# మారీడ్ బాచిలర్స్

ఈ వారం శృంగారకథ

ఎ. శ్రీనివాసరావు

"మెనీ మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే."

ఫైలు లోంచి తలెత్తి చూసింది శాంతి. ఎదురుగా వర్మ!

"ఎందుకు?" అడిగింది.

"మీరు చెప్పక పోయినంత మాత్రాన తెలుసుకోలేననుకున్నారా?"

శాంతి ఏం మాట్లాడలేదు.

"పార్టీ ఇవ్వాల్సి వస్తుందని మాకు చెప్పడం మానేద్దామనుకున్నారా?"

"అబ్బే, అదేం లేదు. ఇవాళ ఏం సెలబ్రేట్ చేసుకోవటం లేదు..."

వర్మ ఒక్క క్షణం పాటు ఏం మాట్లాడలేదు.

---

"ఐ కెన్ అండర్ స్టాండ్ యువర్ ఫీలింగ్స్" సాలోచనగా అన్నాడు.

అప్పటికే స్టాఫ్‌లో ఇద్దరు ముగ్గురు ఫైల్‌లోకి చూస్తున్నట్లు నటిస్తూ, వీళ్ళిద్దర్నీ దొంగ చూపులు చూస్తున్నారు. ఆ చూపులు ఎంత కుత్సితమైనవో, వాటికి కేంద్రమయిన మెదడులు ఎంతగా కుళ్ళి పోయాయో శాంతికి తెలుసు. ఆఫీస్‌లో ఓ ఆడ, మగ నవ్వుతూ మాట్లాడుకుంటే చాలు, వాళ్ళిద్దరికీ 'ఏదో'— ఏదో ఏమిటి? 'అదే'— ఉందని చెవులు కొరుక్కుంటే కాని వాళ్ళకి మనస్థిమితం కలగదు!

వర్మ తన సీట్‌లోకి వెళ్ళాడు. శాంతి ఫైల్‌లోకి తల దూర్చింది. యాంత్రికంగా ఎస్టిమేషన్ చూస్తోందే తప్ప, ఆమె మనసు అక్కడ లేదు. ఆ రోజు ఆమె ఫస్ట్ మారేజ్ ఏనివర్సరీ. మామూలుగా అయితే బాగా సెలబ్రేట్ చేసుకోవాల్సిన అకేషన్. కానీ, ఆమె ఇక్కడ హైదరాబాద్‌లో, ఆమె భర్త ఎక్కడో కాకినాడలో. ఇంక సెలబ్రేట్ చేసుకోవడానికి ఏముంది?

జీవన వ్యయం పెరిగి, జీవనమే పోరాటంగా మారిన ఈ ప్రపంచంలో భార్యా భర్త వేరోడు వారోడుగా ఉద్యోగాలు చేసుకోకపోతే గడపటం కష్టం. కానయితే భార్య ఒక చోట, భర్త ఒక చోట ఉద్యోగమయితే ఇంకా కష్టం. అందులో ఆ జంటది నూతన దాంపత్యం అయితే ఇక చెప్పనే అక్కర్లేదు.

శాంతి సమస్యా అదే!

పెద్దలు కుదిర్చిన పెళ్ళే అయినా, 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా ఉంటారు శాంతి, రాఘవ. పెళ్ళి అయిన కొత్తలో చాలా జాలీగా గడిపారు కాకినాడలో. కానయితే మూడు నెలల క్రితం శాంతిని హైదరాబాద్‌కి ట్రాన్స్‌ఫర్ చేశారు. చూస్తూ చూస్తూ సెంట్రల్ గవర్నమెంట్ జాబ్‌ని వదులుకోలేకపోయింది. అలాగని భర్తనీ వదల లేదు. రాఘవే ఆమెకి ధైర్యం చెప్పి హైదరాబాద్‌లో దింపాడు. తెలుసున్న వాళ్ళింట్లో పేయింగ్ గెస్ట్‌గా ఉంటోంది. ఒక నెల శాంతి కాకినాడ వెళితే, మరో నెల రాఘవ ఇక్కడికి వస్తాడు. అలా జరుగుతోంది వాళ్ళ సంసారం!

పగవాడికి కూడా రాకూడని కష్టం అది. అనుభవించే వాళ్ళకి గాని అందులో ఉన్న కష్టం అర్థం కాదు. పెళ్ళికానంత సేపు పర్లేదు. కానీ పెళ్ళి అయి, కొంతకాలం సుఖాలు అనుభవించి, 'బాచిలర్స్'గా బ్రతకడం నరకంతో సమానం. రాత్రి అయ్యేటప్పటికి అలవాటయిన ప్రాణం అల్లాడిపోయేది మొదట్లో. శరీరం తియ్యగా మూలిగేది. సెగలు కక్కుతున్న ఒంటికి 'దిండే' శరణ్యమయ్యేది.

"మేడమ్, కాఫీ!" అని వినపడడంతో శాంతి ఆలోచనలకి బ్రేక్ పడింది. కుర్రాడు కాఫీ కప్ టేబుల్ మీద పెట్టి వెళ్ళి పోయాడు. చిరాగ్గా అనిపించి నీళ్ళతో మొహం కడుక్కుందామని బాత్ రూమ్‌లో కెళ్ళి, ఫ్రెష్ అప్ అయ్యింది శాంతి. బాత్ రూమ్ లోంచి బయటికొస్తూంటే—

"మాటి మాటికీ అక్కడేం పని గురూ గారూ!" వ్యంగ్యంగా వెకిలిగా నవ్వుతూ అడుగుతున్నాడు టైపిస్ట్ అప్పారావు.

"చూడు నాయనా! చాలా పెద్ద ప్రశ్న వేసేశావు. నీకు అర్థమయ్యేలా చెప్పాలంటే...." గీతోపదేశం చేస్తున్న పోజు పెట్టి చెప్తున్నాడు

> "... అంత చలిలోను శరీరాలు చెమట్లు కక్కేలా విజయవంతంగా అలసిపోయారు ఇద్దరూ! ఆ వేడిలో, వాడిలో గమనించలేదు కానీ అంతా అయ్యేటప్పటికి తామిద్దరూ నేలమీదే ఉన్నామని గుర్తొచ్చింది వర్మకి. అలసి, నలిగిన మల్లెలా ఉంది శాంతి. నెమ్మదిగా లేచి ఆమెను రెండు చేతులలో పైకి లేపాడు. ఆమె కూడా చేతుల్ని అతని మెడచుట్టూ వేసింది..."

వాళ్ళని చూస్తే అసహ్యం వేసింది శాంతికి.

ఆమె సమస్యకి ఇదో కొత్త కోణం. వంటరిగా ఉంటోందని, తెలుసున్న వాళ్ళల్లో చాలా మంది ఆమెకి దగ్గరవ్వాలని వెర్రి వేషాలు, పిచ్చి గంతులూ వేసి ఆమెకి విసుగు తెప్పిస్తూంటారు. మొదట్లో అలాంటి మాటలకి బాధపడినా, రాన్రాను 'మొరిగే కుక్కలు కరవవు!' అని తెలుసుకుని ఆ మాటల్ని పట్టించుకోవడం మానేసింది శాంతి. ఆఫీస్‌లో ఆమెకి సన్నిహితమైన వ్యక్తి ఎవరయినా ఉన్నారంటే— అది ఒక్క వర్మ మాత్రమే! అతని డిగ్నిఫైడ్ బిహేవియర్, సంస్కార పూరితమైన స్నేహం ఆమెని ఆకట్టుకున్నాయి. అదీ కాకుండా అతనిదీ ఆమె లాంటి కేసే! అతనూ 'మారీడ్ బాచిలర్!' అతనిక్కడ జాబ్ చేస్తుంటే, అతని మిసెస్ వరంగల్‌లో జాబ్ చేస్తోంది. గుడ్డిలో మెల్ల అన్నట్లు వారానికోసారి కలుస్తూంటారు!

మామూలుగా సాయంకాలం అయింది!

"శాంతి గారూ! ఇవాళ పిక్చర్‌కి తీసుకెళ్ళకూడదూ?" అన్నాడు వర్మ శాంతి వెళ్ళడానికి బయల్దేరుతూండగా.

"ఏ పిక్చర్‌కి?"

ఆశ్చర్యంగా అడిగింది శాంతి. ఎందుకంటే అతనూ ఆమెను అలా అడగడం అదే ప్రథమం!

"సంగీత్‌లో ఫారిన్ బాడీ చాలా బాగుందిట! విక్టర్ బెనర్జీ యాక్షన్ మార్వలెస్ అంటున్నారు... ఇలా రమ్మంటున్నానని మీరు మరోలా అనుకోకండి! ఈ రోజు సెలబ్రేట్ చేసుకోకుండా వంటరిగా బోర్ ఫీలవుతున్నారేమోనని!"

శాంతి మౌనంగా ఉండటం చూసి అన్నాడు వర్మ.

"అబ్బే, అదేం లేదు! సంగీత్ అంటే బాగా దూరం అని ఆలోచిస్తున్నాను."

"మీరేం భయపడకండి! మిమ్మల్ని ఆటో ఎక్కించి క్షేమంగా, గాంధీ గారి కలల్ని నెరవేరుస్తూ ఇంటికి చేర్చే బాధ్యత నాది!" అన్నాడు వర్మ.

"ఓ.కె. వస్తాను" నవ్వుతూ అంది శాంతి.

"సిక్స్ థర్టీకి షో, సీ యూ!" అంటూ స్కూటర్ మీద వెళ్ళిపోయాడు వర్మ.

శాంతి నెమ్మదిగా నడుచుకుంటూ ఇల్లు చేరింది. స్నానం చేసి, మరో డ్రస్ వేసుకుంది.

"ఎక్కడికమ్మా?" కాఫీ ఇస్తూ అడిగింది ఆంటీ!

"మా ఫ్రెండ్‌తో సినిమాకెళ్తున్నాను ఆంటీ!" చెప్పింది.

"జాగ్రత్తమ్మా!" చెప్పిందామె.

ఆమె థియేటర్ చేరేటప్పటికి వర్మ వెయిట్ చేస్తున్నాడు.

ఆమెని చూసి చిన్నగా నవ్వి, "మీరు ఇండియాలో ఉండాల్సిన వాళ్ళు కారు మేడమ్! టైమ్ అంటే టైమ్‌కి వచ్చేశారు" అన్నాడు.

"పదండి!"

ఇద్దరూ హాల్‌లోకెళ్ళారు. వచ్చి చాలాకాలం అవటంతో పబ్లిక్ రష్ పెద్దగా లేదు. సీట్స్ నంబరింగ్ లేదు.

"ఇక్కడ కూర్చుందామా?"

ఓ కార్నర్ చూపించి అన్నాడు వర్మ. శాంతి తలూపింది. కూర్చున్నారు. ట్రయులర్స్ స్టార్ట్ అయ్యాయి.

"అన్నం ఉడికిందో లేదో చూడటానికి ఒక మెతుకు చాలు. కానీ సినిమా బాగుంటుందో లేదో చెప్పటానికి ఈ ట్రయులర్స్ సరిపోవండి! ఈ ట్రయులర్స్ ఎంతలా మిస్ లీడ్ చేస్తాయంటే... మొన్నా మధ్య రాంబాలోకొచ్చిన సినిమాకి వెళ్ళిన ఒకాయనికి హార్ట్ ఎటాక్



వచ్చిందిట!"

"అదేంటి?"

"ట్రయులర్‌లో ఎన్నో సీన్‌లు చూపెట్టాడుట అంతకు ముందు. తీరా ఆ సినిమాకొస్తే అదో పిల్లల సినిమా. పాపం, ఆ డిజప్పాయింట్ తట్టుకోలేక పోయాడు!"

శాంతి నవ్వాపుకోలేక పోయింది!

ఇంతలో శాంతికి ఎదురుగా ఒకరికోసమే ఒకరు పుట్టినట్లున్న ఓ మార్వాడీ జంట వచ్చి కూర్చున్నారు. ఇద్దరూ విపరీతమయిన లావు. శాంతికి తెరకన్నా వాళ్ళిద్దరి తలలు బాగా కనిపిస్తున్నాయి. చేసేదేం లేక వర్మ వైపు వంగి కూర్చుని సినిమా చూడసాగింది. అప్పుడప్పుడు అతని బలమైన భుజం ఆమె భుజానికి తగిలీ తగలనట్లుగా తగుల్తోంది. హాండ్ రెస్ట్ మీద చెయ్యి పెడితే, గుబురుగా పెరిగిన వెంట్రుకలతో ఉన్న అతని చెయ్యి తగిలి, తన చేతిని వెనక్కి లాగేసుకుంది. సినిమా స్టార్ట్ అయింది. ప్రేక్షకులందరూ బెనర్జీ యాక్షన్‌కు కడుపుబ్బ నవ్వకోలేకుండా ఉండలేకపోతున్నారు. అప్పుడే ఇంటార్వెలా అనుకునేలా ఇంటర్వెల్

పోయాయి. కానీ సినిమాలో పడి బయట వాన పడుతోందన్న విషయాన్ని మరిచి పోయింది. సినిమా అయి బయటకొచ్చేటప్పటికి వాన ఇంకా ఎక్కువైంది. వచ్చిన వాళ్ళందరూ వాన

వచ్చింది.

"ఓ మైగాడ్!" అంది శాంతి. గ్లాసెస్ లోంచి కనపడుతున్న బయట పడుతున్న వానని చూసి. బాగా జోరుగా పడుతోంది వాన.

"వదిలేటప్పటికి తగ్గిపోతుందిలెండి!"

వర్మ మాటలు శాంతిని సంతృప్తి పరచలేక ఎపుడు తగ్గుతుందోనని ఎదురు చూస్తున్నారు. శాంతి కంగారుగా వాచ్ చూసుకుంది. తొమ్మిదీ నలభై. వాన ఇపుడిప్పుడే తగ్గేట్టు లేదు.

"ఇపుడెలా?" అంది ఆదుర్దాగా.

"అంత కంగారు పడతారెందుకు? కాస్సేపు వెయిట్ చేద్దాం..." నవ్వు తెచ్చుకున్నాడు వర్మ.

"రేడియోలో విపరీతంగా వానలు పడతాయంటే నమ్మలేదురా!" ఎవరో ఎవరితోనో అంటున్నారు.

"ఇండియాలో దేనికి కరువు ఉన్నా, 'డిప్రెషన్స్'కి కరువు లేదు!" ఎవరో జోకారు.



ఎవరూ నవ్వే మూడ్‌లో లేరు. వాన పెద్దదవుతోందే కానీ తగ్గటం లేదు. చూస్తూండగానే పదిన్నర అయిపోయింది.

"ఆటోలో వెళ్తాను..."

"ఆటోని పిలవడానికి వెళ్ళేటప్పటికే పూర్తిగా తడిసిపోతాము."

శాంతి ఏం మాట్లాడలేదు. పదకొండింటికి వాన కొద్దిగా తగ్గి, తుంపర పడుతోంది.

మగవాళ్ళందరూ స్కూటర్ల మీద, బైక్‌ల మీద తడుస్తూనే వెళ్ళిపోతున్నారు. అయిదారు జంటలు మిగిలాయి.

"ఆటో పిలుస్తాను."

అని వర్మ బయటికి వెళ్ళాడు. శాంతికి ఏం చెయ్యాలో పాలుపోవటం లేదు. బస్‌లో అయితే పర్లేదు. ఆటో అంటే, ఆమెకి జంట నగరాలు కొత్త. పగలు అయితే కొన్ని ముఖ్యమైన స్ట్రీట్స్‌ని గుర్తు పట్టగలదు. కానీ రాత్రిపూట ఆటోవాడు ఎన్నెన్ని గల్లీలు తిప్పి, ఏమయినా చేస్తాడేమోనని భయంగా ఉంది. పది నిమిషాలకి వర్మ పూర్తిగా తడిసిపోయి తిరిగొచ్చాడు.

"ఖాళీ ఆటోయే కనపడటం లేదు. అన్నీ ఎంగేజ్డే!"

"ఏం చేద్దాం?"

"మీరు ఇంకోలా అనుకోనంటే..." వర్మ అర్థోక్తిగా అన్నాడు.

"అంటే?"

"నేను స్కూటర్ మీద మిమ్మల్ని డ్రాప్ చేస్తాను!"

"కానీ, వాన?"

"నా ఫ్లాట్ వెస్ట్ మారేడ్‌పల్లి. ఇక్కడికి బాగా దగ్గరే. నేను వెళ్ళి గొడుగు పట్టుకొస్తాను!"

"నేనూ వస్తాను" అప్రయత్నంగా అంది శాంతి.

"మీ ఇష్టం!"

వర్మ స్కూటర్ తీసుకొచ్చాడు. వెనక సీటు మీద మౌనంగా కూర్చుంది శాంతి. చినుకులు బాగా పడుతున్నాయి. స్కూటర్ వేగంగా పోనిస్తున్నాడు. రోడ్లన్నీ చాలా వరకూ నిర్మానుష్యంగా ఉన్నాయి. చినుకులు హోరు వానగా మారాయి. అప్పటికే చాలా బాగా తడిసి పోయారిద్దరూ. వర్మ స్కూటర్ స్లో చెయ్యబోతుంటే. "పోనీండి!" అంది శాంతి. లాంబా దగ్గరికి వచ్చేసరికి వాన మరింత పెరిగిపోయి, దానికి భయంకరమయిన ఈదురు గాలి తోడయింది. తడిసి ముద్దయిపోయారు. తన ఇల్లు రాగానే స్కూటర్ ఆపాడు వర్మ. పార్క్ చేసి లిఫ్ట్‌లోకి నడిచి థర్డ్ ఫ్లోర్ చేరారు. తల నుంచీ పూర్తిగా తడిసిపోయి, వాళ్ళిద్దర్నించీ నీళ్ళు ధారగా కారుతున్నాయి.

వైట్ శారీ ఎందుకు వేసుకున్నానా అని తనని తనే తిట్టుకుంది శాంతి. పూర్తిగా తడిసిపోయి ఆమె వంటికి అంటుకుపోయి, వంపు సొంపుల్ని మరింతగా ప్రస్ఫుటం చేస్తోంది చీర. "రండి!" అంటూ ఆహ్వానించాడు శాంతిని.

శాంతికి ఇబ్బందిగా ఉంది. నీళ్ళోడుతున్న ఆ బట్టలతో అతని ఇంట్లోకి వెళ్ళి ఇంటిని ఖరాబు చెయ్యడం ఇష్టం లేక నిలబడిపోయింది. రెండు టవల్స్ తీసుకొచ్చి, "తుడుచుకోండి"

అన్నాడు వర్మ. శాంతి యాంత్రికంగా అందుకుంది. బయట వాన మరింత పెరిగి తుఫాను బీభత్సాన్ని సృష్టిస్తోంది.

"మీరు ఇక్కడే ఉంటే మంచిదనుకుంటాను" అన్నాడు వర్మ.

శాంతి ఏం మాట్లాడలేదు. ఇంత రాత్రి, ఇంత వానలో ఇంటికి వెళ్ళి అంటికి ఎక్స్‌ప్లనేషన్స్ ఇవ్వడం కన్నా, ఇక్కడ ఉండటమే నయమనిపిస్తోంది ఆమెకీను! కానీ 'పరాయి పురుషుడింట్లో' అన్న ఆలోచనే ఇబ్బందిగా ఉంది.

"నా మిసెస్ నైటీస్ ఉన్నాయి. మీకు సరిపోతాయనుకుంటా!"

"ఇవ్వండి!" అంది.

లోపల్నుంచి తీసుకొచ్చి— "బాత్‌రూమ్!" అంటూ దారి చూపెట్టాడు.

బాత్‌రూమ్‌లో వెళ్ళింది

మొత్తం బట్టలన్నీ విప్పి, లంగా, బ్రాలని బాగా పిండి వాటినే మళ్ళీ వేసుకుంది. టవల్‌తో ఒళ్ళంతా తడుముకుంది. నైటీ వేసుకుంది. కొద్దిగా టైట్ అయింది. గుండెల దగ్గర బాగా టైట్‌గా వుంది. శాంతికి తన కొలతల మీద చిన్నగా కోపమొచ్చింది. మొత్తమంతా ప్రపోర్షనేట్‌గా వుండే ఆమె బాడీ లోని స్పెషల్ ఎక్స్‌ట్రా— చెస్ట్! అదే స్పెషల్ ఎట్రాక్షన్!

ఆమె బయటకొచ్చేసరికి వర్మకూడా డ్రస్ మార్చుకుని ఉన్నాడు. పాల మీగడ లాంటి లుంగీ, లాల్చీ. శాంతి దృష్టి లాల్చీ లోంచి స్పష్టంగా కనపడుతున్న గుబురుగా పెరిగిన వెంట్రుకల మీద పడ్డాయి. వర్మ దృష్టి ఆమె నైటీ మీద పడింది. "టైటు అయినట్టుంది!" అన్నాడు. శాంతికి సిగ్గేసుకొచ్చింది. ఎంత పిండినా తడిసిన బ్రా లోపల ఉండటం వల్ల ఆ మేర; లంగా వల్ల నైటీ క్రింద భాగం తడిసిపోయి వంటికి అంటుకుపోతున్నాయి.

"చలిగా ఉన్నట్లుంది. కాఫీ వేస్తాను" అన్నాడు అసందర్భంగా.

"నేను వేస్తాను. అదిగో వంటిల్లు" అంటూ శాంతి అటువైపు నడవసాగింది. "వద్దండి. మీరు నా గెస్టులు..." అంటూ వర్మ ఆమెకేసి వస్తూండగా— చిన్నగా టప్ మన్న చప్పుడుతో— కరెంట్ పోయింది.

"అయ్యో!" అన్నారిద్దరూ. "మీరు అక్కడే ఉండండి. నేను కొవ్వొత్తి వెలిగిస్తాను!" అన్నాడు వర్మ.

చేతులు ముందుకు చాచి అటూ ఇటూ తడుముతూ వస్తున్నాడు.



## 'మృగనయని' పల్లవి

'మృగనయని'తో మంచి పేరు తెచ్చుకున్న నటి పల్లవీజోషి మహారాష్ట్రకు చెందిన యువతి. అయినా మరాఠీలో వేయడం ఆమెకు ఇష్టం వుండదు. 'మృగనయని' వేసాక ఆమెలో మార్పు వచ్చి ఇటీవలనే ఒక మరాఠీ సీరియల్ వేసేందుకు అంగీకరించింది.

అది చూసి ఊపిరి బిగపట్టింది. అక్కడ్నుంచి దూరంగా జరగమంటున్న సంస్కారాన్ని ఆమె ఉన్న చలి వాతావరణం చంపేస్తోంది. ఏం జరుగుతుందిలే నన్న మొండి ధైర్యం, ఏదో జరగాలన్న తపన. నెమ్మదిగా వర్మ తడుముకుంటూ ఆమెకి సమీపంగా జరిగాడు.

చేతిని ముందుకు జరిపి తడుముతే— ఆమె గుండెల మీద పడ్డాయి. ఒక్క క్షణం పాటు అవేమిటో అర్థంకాక చేతిని అటూ ఇటూ కదిపి అవేమిటో గ్రహించేసరికి నరాలన్నీ జివ్వుమన్నాయి. శాంతి ఒళ్ళు ఝల్లుమంది. ఆమె ఏదో అనే లోగానే అతను ఆమెని ఉధృతంగా తనకేసి లాక్కున్నాడు. శాంతి అడ్డు చెప్పలేకపోయింది. ఆ బిగికౌగిలిలో నిప్పు రాజుకుని వేడి మొదలయింది. అతని చేతులు ఆమె వీపు మీదుగా గాఢంగా అదుముకుంటే, ఆమె చేతులు అతని మెడ చుట్టూ అల్లుకుంటున్నాయి. శరీరాలు రగులుకుంటున్నాయి. ఆమె మోహాన్నంతా వెచ్చని పెదాలతో ముద్దాడటం మొదలు పెట్టాడు. పెదాల జంటలు కలుసుకుని అధరామృత సుధారసం చెయ్యసాగాయి. ఆ ముద్దులకి అంతే లేదు. కంఠం మీద ముద్దులు, చెవుల మీద, పెదాల మీద, బుగ్గల మీద, చుబుకం మీద ముద్దులే ముద్దులు! అంతటితో ఆగిపోవడం యవ్వనానికి చేతకాదు. అతని చేతులు క్రిందికి దిగి పిరుదుల్ని నొక్కుతూ వాటి చుట్టు కొలతల్ని చూస్తున్నాయి. ఆమెలో కోరిక మేలుకోవడం మొదలయింది. స్పష్టంగా అతనిలోని ప్రత్యేకత తెలుస్తోంది. హెర్క్యులిస్! మస్కులిన్ బాడీ అతనిది. తపనగా అతని లాల్చీ పక్కకి తప్పించి తలని గుబురుగా పెరిగిన అతని ఛాతీలో దాచుకుంది. నెమ్మదిగా ఆమెని అలాగే నేల మీద పడుకోపెట్టాడు. చీకట్లోనూ అతని చేతులు క్రమం తప్పకుండా సక్రమంగా ఆమెని ఆక్రమించుకుంటున్నాయి. నెమ్మదిగా నైటీ హుక్స్ తప్పించి ఆమె బంగారు కొండల్ని ముద్దాడాడు. ఆమె మత్తుగా మూలిగింది. అతను ఆమె నైటీని పైకి తప్పించసాగాడు.

అంతలో— ఒక్కసారిగా కరెంట్ వచ్చింది! గది అంతా వెలుగు ఆక్రమించుకుంది. శాంతి సిగ్గుల మొగ్గ అయింది. చేతులతో మొహాన్ని దాచుకుంది. "సిగ్గా?" అంటూ ఆ చేతుల్ని తప్పించే ప్రయత్నం చేశాడు వర్మ. "ఏయ్!" అంది చిరుకోపంగా చేతులు తీసేసి. "సిగ్గెందుకు?" అని అడిగి, 'ప్లీజ్!' అంటూ ఆమె మీదకి చేరాడు. ఆమె మెలి తిరిగిపోతుంటే, అతను ఊగిపోతున్నాడు. మొజాయిక్ ఫ్లోరింగ్ మీద పట్టు తప్పకుండా ఆమెని అదిమి పట్టి చెలరేగి పోసాగాడు.

అంత చలిలోనూ శరీరాలు చెమట్లు కక్కేలా విజయవంతంగా అలసిపోయారు ఇద్దరూ. వేడిలో, వాడిలో గమనించలేదు కానీ అంతా అయ్యేటప్పటికి, తామిద్దరూ నేల మీద ఉన్నామని గుర్తొచ్చింది వర్మకి. శాంతి కేసి చూశాడు. అలసి, నలిగిన మల్లెలా ఉంది శాంతి. నెమ్మదిగా లేచి ఆమెని రెండు చేతులతో పైకి లేపాడు. ఆమె కూడా చేతుల్ని అతని మెడ చుట్టూ వేసింది. ఆమెని బెడ్ మీదకి చేర్చాడు.

### ఎక్కడికి

పోలీస్: "మీ ఆయన కనిపించలేదు అని కంప్లయింట్ ఇచ్చావ్! ఈ రాత్రివేళ ఎక్కడికి వెళ్లాడు—?

కాంతమ్: "మా ఆయన రాత్రిళ్ళు నిద్రలో లేచి నడిచే అలవాటు వుంది."

పోలీస్: నడిచే అలవాటు వుంటె ఎక్కడికి వెళ్ళుంటాడు?

కాంతమ్: "దొంగతానానికి..."

పోలీస్: ఆ....

దోమవరపు బల్తాజార్.

కానయితే— శాంతిలో ఆ మార్నాటి నుంచీ గిల్టీ కాన్షస్ ప్రారంభమయింది. వివాహ బంధానికి కట్టు పడకుండా తప్పు వేశానన్న సంఘర్షణ ఆమెని నిలువెల్లా ఊపెయ్యసాగింది. బలహీన క్షణంలో వర్మకి లొంగిపోయినా, భర్తకి ద్రోహం వేశానన్న ఆలోచన ఆమెలో ఇంతింతై వటుడంత అయింది!

భర్తతోనే తన వ్యధ చెప్పుకోవాలని నిర్ణయించుకుని— ఆ వీకెండ్‌లో గౌతమిలో కాకినాడ చేరింది!

ఆమె వెళ్ళేసరికి ఇల్లు తాళం పెట్టి ఉంది. అంత ఉదయాన్నే రాఘవ ఎక్కడికెళ్ళాడా అని ఆశ్చర్యపోతూ, తన దగ్గరున్న డూప్లికేట్ కీతో లోపలికి వెళ్ళింది బెడ్‌రూమ్‌లో నలగిన ప్రక్క మీద అక్కడక్కడా పడి ఉన్న మల్లెలు. ఆమె అటూ ఇటూ చూస్తూండగా కంగారుగా రాఘవ వచ్చాడు.

"ఏంటి, శాంతి? నువ్వా? ఇవాళ వచ్చేవేమిటి, ఎపుడూ లేనిది? ఏమిటలా చూస్తున్నావు. త్వరగా కాఫీ పెట్టవూ. తల పగిలిపోతోంది..." అంటూ హడావుడి బడుతూ తడబడుతు న్నాడు. ఎవరూ చెప్పక్కర్లేదు. అతని తడబాటే అతను వేసిన పనిని చెప్తోంది.

శాంతి అతనినేం అడగలేదు. చిత్రంగా ఆమెలో ఉన్న టెన్షన్ అంతా మాయమయిపోయింది. ఈయనా 'మారీడ్ బాచిలరే' అనుకుంది దీర్ఘంగా నిట్టూరుస్తూ!

యాంత్రికంగా తిరిగి హైద్రాబాద్ చేరింది.

రెండు మూడు రోజులు పోయాక—

"మళ్ళీ ఎప్పుడు?" ఎవరూ వినకుండా శాంతితో గుసగుగా అన్నాడు వర్మ.

శాంతి కంగారుగా అటూ ఇటూ చూసింది.

"డోంట్ వర్రీ— ఐయామ్ ఆపరేటెడ్!" అన్నాడు చిలిపిగా.

"ఛీ!" అంది శాంతి.

"థాంక్యూ!" అన్నాడు వర్మ.

ఆమె ఎపుడు 'ఛీ' అని నవ్వుతూ అంటుందో అతనికి బాగా తెలుసు!

"తొమ్మిదికి వచ్చెయ్యి!"

"కాదు ఏడింటికే వస్తాను..."

శాంతి నవ్వింది. ఆ నవ్వులో ఎలాంటి తొట్రుపాటూ లేదు. ●

# ఐక్యత




ఆఫీసు నుంచి ఇంటికి రాగానే చాలుకుర్చీలో కూర్చున్నాడు రాజారావు. ఈ రోజు అతనికి చాలా ఆనందంగా ఉంది. 'తన చిరకాల వాంఛ త్వరలో నెరవేరబోతోంది. తమ ఆఫీసులో యూనియన్ సెక్రటరీ శ్రీధరరావును ఆ పదవి నుంచి దింపేయాలని చాలా రోజుల నుంచీ ప్రయత్నిస్తున్నాడు. ఒక్కొక్కరినీ మెల్లగా తన వైపు త్రిప్పుకొంటున్నాడు. ఈ రోజు జరిగిన రహస్య సమావేశంలో ఇరవై మంది వస్తే చాలు, తాను ధైర్యంగా ఎన్నికలు జరుపమని అడగవచ్చు. ఈసారి తాను సెక్రటరీ అయితే ఆ శ్రీధరరావును ముప్పుతిప్పలు పెట్టడం ఖాయం. వాడు ట్రాన్స్‌ఫర్ చేయించుకొని పారిపోవడం ఖాయం.

రాజారావు కుర్చీలోంచి లేచి కళ్ళు, చేతులు కడుక్కొనేందుకు పెరటివైపు నడిచాడు. బాత్‌రూమ్ వైపు పోబోతూ, లోనుంచి మాటలు వినిపించి నిలబడిపోయాడు.

"ఏమండీ, ఎందుకు మీరిలా గుర్తింపులేని ఖర్చులన్నీ వేస్తారు. మీ అన్నలా మీరు నెలకింత అని యింటికి యిస్తున్నారు కదా. మళ్ళీ యిలా కూరగాయలు, నెయ్యి, మందులు అంటూ ఖర్చులు వేస్తూ పోతే చివరకు మన పిల్లలకేం మిగలదు. మీరు కాస్త బ్రతకడం నేర్చుకోండి."

"అలాగే లేవే. ఇకపై నెల మొదట్లో యిచ్చే డబ్బు యిచ్చేసి, ఆపై యింటికై నయాపైసా ఖర్చు వేయను. సరేనా."

తన రెండవ కొడుకు, కోడలు మాట్లాడుకొనే మాటలు యిక వినలేక, భార్యను కాఫీ అడుగుదామని వంటింటివైపు నడిచాడు. అక్కడ తన మూడవ కొడుకు తన భార్యతో మాట్లాడుతున్నాడు.

"అమ్మా! ఇక అన్ని పనులు వేయడం నా వల్లకాదు. వాళ్ళిద్దరిలా నాకు ఉద్యోగం లేనంత మాత్రాన నన్నో పనిమనిషిని చేసి యింటి చాకిరీ అంతా చేయించడం న్యాయం కాదు. నేనూ పరీక్షలకు చదువుకోవాలి. ఇకపై యింటి పని ముగ్గురూ సమానంగా పంచుకోవాలి. ఒక రోజు నేను కూరగాయలు తెస్తే, యింకో రోజు యింకొకరు తేవాలి. ఒక నెల నేను కరెంట్ బిల్ కడ్తే, యింకో నెల యింకొకరు కట్టాలి.

మనస్సు చివుక్కుమంది రాజారావుకు. దిగాలుగా మేడ మెట్లు ఎక్కసాగాడు. ఇంతలో అక్కడా మాటలు వినిపించి ఆగిపోయాడు.

"అయినా మీ తండ్రికి లేని బాధ్యతలు మీకెందుకండీ. ఎవరెటు పోతే మీకేం? నా మాట విని, నెలకింత అని యివ్వడం తప్ప యింకే విషయం లోనూ మీరు తల దూర్చకండి."

తన పెద్ద కోడలు తన కొడుకుకు చేస్తున్న హితబోధ విని, తిరిగి క్రిందకు వచ్చి తన కుర్చీలో కూర్చున్నాడు రాజారావు. కళ్ళు మూసుకొని ఆలోచనలో మునిగిపోయాడు. తను తన ఆఫీసులో అందరూ ఐకమత్యంగా ఉండటం యిష్టం లేక తన స్వార్థం కోసం, శ్రీధరరావును దింపడం కోసం ఆఫీసును రెండుగా చీల్చాడు. కానీ తన యింట్లోనే రాజకీయాలు నడుస్తున్నాయి. ఏ ఇల్లు ఆదర్శవంతంగా ఉండాలనుకొన్నాడో ఆ ఇల్లే యిప్పుడు ముక్కలుగా చీలబోతోంది. రాజారావులో పశ్చాత్తాపం మొదలైంది. "అవును. ముందు తను తన యింట్లోని మనుషులకు మరమ్మతు చేయాలి. ఆపై శ్రీధరరావుకు దగ్గరై ఆఫీసులో పడిపోతున్న ఐక్యతను మళ్ళీ నిలబెట్టాలి."

ఇప్పుడు రాజారావు మనసు ప్రశాంతంగా ఉంది.

— సి.ఎన్. చంద్రశేఖర్.